సీఎం కప్ జెర్సీ ఆవిష్కరణ

ఈనెల 7 నుంచి టోర్నీ ప్రారంభం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే ఆలోచనతో తీసుకు రాబోతున్న సీఎం కప్ టోర్నీకి రంగం సిద్ధమ వుతున్నది. బుధవారం పెద్దపల్లిలో సీఎం కప్ జెర్సీ, బ్రోచర్, ట్రోఫీని సీఎం రేవంత్‌రెడ్డి అధి కారికంగా ఆవిష్కరించారు. ఈనెల 7 నుంచి జనవరి 2వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో దాదాపు 36 క్రీడాం శాల్లో పోటీలు జరుగనున్నాయి. టోర్నీలో పోటీపడే ప్లేయర్లు సీఎం కప్ గేమ్స్ మేనేజ్ మెంట్ సిస్టం(జీఎంఎస్) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీబాలదేవి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సత్తాచాటిన సూర్యవంశీ

అండర్-19 ఆసియాకప్ సెమీస్‌లో భారత్

సూర్యవంశీ (76*)

షార్జా: ప్రతిష్ఠాత్మక అండర్-19 ఆసియా కప్‌లో యువ భారత్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో యునై టెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)పై ఘన విజయం సాధించింది. యూఏఈ నిర్దేశించిన 138 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని యువ భారత్ 16.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 పరుగులు చేసింది. ఓపెనర్లు వైభవ్ సూర్య వంశీ(46 బంతుల్లో 76 నాటౌట్, 3ఫోర్లు, 6సిక్స్‌లు), ఆయూశ్ మాత్రె(51 బంతుల్లో 67 నాటౌట్, 4ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీలతో కదంతొక్కారు. ఐపీఎల్‌లో 1.10 కోట్ల ధర పలికిన 13 ఏండ్ల సూర్య వంశీ అంచనాలకు అనుగుణంగా సత్తాచా టాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో విఫలమైన సూర్యవంశీ యూఏఈపై ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తొలుత యూఏఈ 44 ఓవర్లలో 137 పరుగులకు ఆలౌటైంది. రయాన్ (35), అక్షత్(26) రాణించగా, మిగతా వారు ఘోరంగా విఫలమయ్యారు. ఆయూ శ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

15 ఏండ్ల తర్వాత

వెస్టిండీస్ గడ్డపై బంగ్లాదేశ్ చారిత్రక గెలుపు

కింగ్‌స్టన్: వెస్టిండీస్ గడ్డపై బంగ్లాదేశ్ జట్టు 15 ఏండ్ల తర్వాత చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుంది. విండీస్‌తో ముగిసిన రెండో టెస్టులో బంగ్లా 101 పరుగుల తేడాతో భారీ గెలుపు అందుకుంది. బంగ్లా నిర్దేశించిన 287 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 185 పరుగు లకే కుప్పకూలింది. తైజుల్ ఇస్లాం(5/50) ధాటికి విండీస్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. కొవెమ్ హాడ్జ్(55), కెప్టెన్ క్రేగ్ బ్రాత్‌వైట్(43) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. హసన్, తస్కిన్ రెండేసి వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. అంతకు ముందు ఓవర్‌నైట్‌స్కోరు 193/5తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన బంగ్లా 268 పరుగులు చేసింది. జాకెర్ అలీ(91) టాప్‌స్కో రర్‌గా నిలిచాడు.

భారత్ హ్యాట్రిక్

ఫైనల్లో పాకిస్థాన్‌పై 5-3తో విజయం

అరైజీత్‌సింగ్ నాలుగు గోల్స్‌తో విజృంభణ • జూనియర్ ఆసియా కప్ హాకీ

మస్కట్: ప్రతిష్ఠాత్మక జూనియర్ ఆసియాకప్‌లో యువ భారత్ దుమ్మురేపింది. కుర్రాళ్లు కొదమసింహాల్లా కదంతొ క్కారు. డిఫెండింగ్ చాంపియన్ హోదాకు న్యాయం చేస్తూ బుధవారం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో భార త్‌త 5-3తో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై విజయదుందుభి మోగించింది. వరుసగా మూడోసారి టైటిల్‌ను ఒడిసిపట్టు కుని హ్యాట్రిక్‌ను ఖాతాలో వేసుకుంది. ఆఖరి వరకు హోరా హోరీగా సాగిన తుది పోరులో యువ భారత్ తరపున అరై జీత్‌సింగ్ హండల్ ఏకంగా నాలుగు గోల్స్(4ని, 18ని, 47ని, 54ని) చేయగా, దిల్‌రాజ్‌సింగ్(19ని) మరో గోల్ నమోదు చేశాడు. సుఫియాన్ ఖాన్(30ని, 39ని), హన్నన్ షాహిద్(3ని) పాకిస్థాన్‌కు గోల్స్ అందించారు. మూడో స్థానం కోసం వర్గీకరణ పోరులో జపాన్ 2-1తో మలేషి యాపై విజయం సాధించింది. భారత్, పాక్ ఫైనల్ పోరు రసవత్తరంగా సాగింది. ఇరు జట్లు తొలి క్వార్టర్‌లో బంతిపై పట్టు సాధించేందుకు బాగా ప్రయత్నించాయి. అయితే మ్యాచ్ 3వ నిమిషంలో హన్నన్ గోల్‌తో పాక్ 1-0 ఆధి క్యంలోకి వెళ్లింది. నిమిషం వ్యవ ధిలోనే దక్కిన మొదటి పెనాల్టీ కార్నర్‌ను అరైజీత్ గోల్ చేయ డంతో స్కోరు 1-1తో సమ మైంది. ఇదే దూకుడు రెండో క్వార్టర్‌లో కొనసాగించిన భార త్‌కు 18వ నిమిషంలో అరైజీత్ గోల్‌తో పాటు దిల్‌రాజ్ గోల్‌తో ఆధిక్యం 3-1కి చేరింది. మూడో క్వార్టర్‌లో పుంజుకున్న పాక్ 30వ నిమిషంలో సుఫియాన్ గోల్‌తో పోటీలోకి వచ్చింది. 47వ నిమిషంలో అరైజీత్ ఫీల్డ్ గోల్‌తో మ్యాచ్‌పై భారత్ పట్టు సాధిం చింది. మ్యాచ్ మరో 10 నిమిషాల్లో ముగుస్తుందనగా దక్కిన పెనాల్టీ కార్నర్లను భారత్ గోల్స్‌గా మలుచడంతో పాక్‌పై విజయం ఖరారైంది.

టైటాన్స్‌కు ఏడో ఓటమి

ప్రొ కబడ్డీ లీగ్

పుణె: ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ మళ్లీ తడబ డింది. పుణె అంచెలో భాగంగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో టైటాన్స్ 33-36 తేడాతో యూపీ యోధాస్ చేతిలో ఓడింది. లీగ్‌లో ఇది వరుసగా రెండో ఓటమి కాగా, మొత్తంగా ఏడోది. మ్యాచ్ విషయానికొస్తే..తొలి అర్ధభాగంలో టైటాన్ ఆధిక్యం కనబరిచినా..కీలకమైన ద్వితీయార్ధంలో వరుస తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. టైటాన్స్ తరపున కెప్టెన్ విజయ్ మాలిక్(11) మరోమారు టాప్‌స్కోరర్‌గా నిలువగా, మంజిత్(7), అశిష్ నార్వల్ నాలుగేసి పాయింట్లతో రాణించినా లాభం లేకపోయింది. యోధాస్ జట్టులో గగన్ నౌడా(15) సత్తాచాటాడు.

ఎక్కడైనా ఓకే

బ్యాటింగ్ ఆర్డర్‌పై రాహుల్ స్పష్టత

అడిలైడ్: ఆస్ట్రేలి యాతో అడిలైడ్ టెస్టు కోసం భారత్ అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకుం టున్నది. పెర్త్ టెస్టు విజ యంతో మంచి ఊపుమీదున్న టీమ్‌ఇండియా గులాబీ బంతితో శుక్రవారం నుంచి మొదలయ్యే డే అండ్ నైట్ టెస్టు కోసం చెమ టోడుస్తున్నది. గులాబీ బంతితో నెట్స్‌లో గంటల కొద్ది ప్రాక్టీస్ చేస్తూ కంగా రూల గట్టి కౌంటర్ ఇచ్చేం దుకు పావులు కదుపుతున్నది. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్‌శర్మ రాకతో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చోటు చేసుకునే అవ కాశాలు కనిపిస్తున్నాయి. తొలి టెస్టులో అదరగొట్టిన యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌ను కొన సాగిస్తారా లేక రోహిత్‌ను ఓపెనిం గ్‌కు పంపిస్తారా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ 'జ ట్టులో ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. తుది జట్టులో చోటు కాపాడుకోవడమే నా లక్ష్యం. టీమ్ మేనేజ్‌మెంట్ ఏ స్థానంలో పంపినా ఆడు తాను. ఇప్పటికే టాపార్డర్, మిడిలార్డర్‌లో ఆడటం ద్వారా అనుభవం సంపాదించాను. గతంలో ఎలా ఆడాలనే దానిపై ఒకింత ఇబ్బంది పడ్డాను. కానీ వన్డేల్లో, టెస్టుల్లో వేర్వేరు స్థానాల్లో బరిలోకి దిగడం ద్వారా రాటుదే లాను' అని అన్నాడు.

ఫ్యాన్స్‌కు 'నో పర్మిషన్':

బీజీటీ సిరీస్‌లో భారత నెట్ ప్రాక్టీస్ సెషన్లకు అభిమానులను అనుమతిం చకూడదని నిర్ణయానికి వచ్చారు. ఆసీస్‌తో రెండో టెస్టు కోసం మంగళ వారం ఓపెన్ నెట్ ప్రాక్టీస్ సెషన్స్‌కు ఫ్యాన్స్‌ను అనుమతించారు. టీమ్ ఇండియా క్రికెటర్లు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో వందల సంఖ్యలో అభి మానులు వచ్చారు. నెట్స్ వద్ద ఫ్యాన్స్ అరుపులు, కేకలతో ప్లేయర్లు ఇబ్బంది పడ్డారు. దీంతో ఇప్పటి నుంచి ఎవ రిని అనుమతించవద్దని నిర్ణయం తీసుకున్నారు.

వరుసగా ఐదో డ్రా

ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్

సింగపూర్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో డ్రాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతున్నది. డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్(చైనా), దొమ్మరాజు గుకేశ్(భారత్) మధ్య బుధవారం ఎనిమిదో రౌండ్ పోరు ఎలాంటి ఫలితం లేకుండానే డ్రాగా ముగిసింది. మెగాటోర్నీలో ఈ ఇద్దరి మధ్య ఇది వరుసగా ఐదో డ్రా కావడం విశేషం. ఎనిమిది రౌండ్లు ముగిసే సరికి ఇద్దరు ప్లేయర్లు ప్రస్తు తం నాలుగేసి పాయింట్లతో సమంగా కొనసాగుతున్నారు. ఇద్దరి మధ్య పోరు 51 ఎత్తుల్లో ముగిసింది.

ప్రిక్వార్టర్స్‌లో ప్రియాంశు, తన్వి

గువాహటి: గువాహటి మాస్టర్స్ టోర్నీలో టాప్ సీడ్ ప్లేయర్లు ప్రియాంశు రజావత్, తన్విశర్మ ప్రిక ార్వర్ట్స్‌లోకి ప్రవేశించారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ పోరులో ప్రియాంశు 22-20, 21-14తో ఆర్యపై విజయం సాధించాడు. మహి ళల సింగిల్స్‌లో తన్విశర్మ 21-18, 21-14తో తాన్య హేమంత్‌పై గెలిచి ముందంజ వేసింది. శ్రియాంశి వలి శెట్టి 21-19, 21-14తో ఉన్నతి హుడాపై గెలిచింది.

స్క్వాష్ దిగ్గజం రాజ్‌కు మోదీ నివాళి

న్యూఢిల్లీ: దివంగత భారత స్క్వాష్ దిగ్గజం రాజ్ మనచందకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పిం చారు. దేశ స్క్వాష్‌కు రాజ్ చేసిన సేవ లను ప్రశంసించిన మోదీ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి ప్రకటించారు. అద్భుత ఆటతీ రుతో ఎంతో మందికి రాజ్ ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

ఎంజేపీలో స్పోర్ట్స్‌మీట్ షురూ

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలం గాణ): మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురు కుల సొసైటీ పరిధిలోని జగదేవ్‌పూర్ బాలి కల పాఠశాలలోని స్కూల్ అండ్ కాలేజ్‌లో బాలికలకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల స్పోర్ట్స్ మీట్‌ను సెక్రటరీ సైదులు బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభాపా టవాలు వెలుగులోకి రావడానికి స్పోర్ట్స్ మీట్లు ఎంతగానో దోహదపడతాయని వివ రించారు. ఈ ఏడాది 12 మంది ఎంజేపీ విద్యార్థినిలు జాతీయస్థాయి క్రీడా పోటీ లకు ఎంపికయ్యారని సంతోషం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్, రన్నింగ్, కబడ్డీ, ఖోఖో, చెస్, వాలీబాల్ లాంటి క్రీడలకు సంబంధించి అండర్ 14, 17,19 విభా గాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, మొత్తంగా 1400 బాలికలు, 1400 బాలురు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలి పారు. పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.



Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.